# ఆ చీకటి రాత్రి...

## -టి.ఎన్.కృష్ణమోహన్

చీకటి...

కన్ను పొడుచుకున్నా కానరానంతటి కటిక చీకటి!

చంద్రుడు ప్రకాశిస్తున్నా దట్టంగా ఆకాశం నిండా మబ్బులు అలుముకుని ఉండటంతో అంతటా గాఢమైన అంధకారం నిండివుంది.

అర్ధరాత్రి పన్నెండు గంటలు.

ఆ సమయంలో భయంకరమైన భీమగిరి అడవిలో సన్నటి ఆ కాలిబాట వెంట నిర్భీతిగా, చేతిలో దివిటి వెలుగుతో దారి చేసుకుంటూ శ్మశానాల్ని పరిపాలించే ఆది భైరవిలా ముందుకు పోతోందో యువతి.

ఆ యువతికి దాదాపుగా పాతికేళ్లు ఉండొచ్చు. ఆమెకి కొద్ది గజాల దూరంలో సాయుధులైన నలుగురు వ్యక్తులు ఆమెని అనుసరిస్తున్నారు. బాట కిరుప్రక్కలా వున్న వృక్ష సముదాయాలు పిచ్చెత్తిన పిశాచాల సమూహంలా ఈదురుగాలికి భయంకరంగా నృత్యం చేస్తున్నాయి—

నడుస్తున్న ఆమె కాళ్లక్రింద ఎండుటాకులు నలుగుతూ చిటపటమని శబ్దం చేస్తూ మృత్యుగీతాలు ఆలపిస్తున్నాయి.

దూరంగా అడవిలోని నిశ్శబ్దాన్ని భంగపరుస్తు తోడేళ్లు, నక్కలు ఉండుండి ఊళలు పెడుతూ ఏడుస్తున్నాయి. చిటికలో రాలిపడే నక్షత్ర శకలాల్లా మిణుగుర్లు చెట్ల మీద దర్శనమిస్తున్నాయి.

రకరకాల క్రిమికీటకాదులు కర్ణహేయంగా... గుండెల్ని జలదరింప చేసేలా గోలపెడుతున్నాయి. వాటికి తోడు పరమ భీకరంగా కీచురాళ్ల రొద.

మరో అయిదు నిమిషాలకి శ్మశాన ప్రశాంతత నెలకొన్న ఆ అటవీ ప్రాంతంలో హఠాత్తుగా కలకలం. అట్నుంచి ఎవరోకొంతమంది దివిటీలతోతుపాకులతో పరిగెత్తుకుంటూ వస్తున్నారు

పరిసరాలన్నీ పరమ దారుణంగా ఉన్నాయి. ఆ పరిసరాల్ని చూస్తూ... ఆమెని అనుసరిస్తున్న నలుగురిలో ఒకడు భయంతో కంపించిపోతున్నాడు సాయుధుడై ఉండికూడా. రెండోవాడు దిగజారిపోతున్న ధైర్యాన్ని కూడగట్టుకుంటూ పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ నడుస్తున్నాడు.

మిగతా ఇద్దరి పరిస్థితి కూడా దాదాపుగా అలాగే ఉంది. కానీ... వీళ్లందరికీ అతీతంగా... ఆ పరిసరాలకి భిన్నంగా, నిర్భీతిగా ఆ కాలిబాట వెంట నడుస్తూ పోతోందా యువతి.

నడుస్తోందన్న మాటేగానీ ఆమె హృదయంలో మాత్రం బడబాగ్ని జ్వాలలు పగతో... కసితో ప్రజ్వరిల్లుతున్నాయి. తనవాళ్లందర్నీ చంపిన శత్రువులు భీమగిరి అడవిలో ఉన్నారని తెల్సుకున్న ఆమె వాళ్ళందర్నీ మట్టుబెట్టే ప్రయత్నంలో స్థిరనిశ్చయంతో అడవిలోకి బయలుదేరింది అంత రాత్రి సమయంలో కూడా. అంత ప్రమాదకరమైన అడవిలో ఎంత ధైర్యవంతుడినైనా క్షణకాలం సేపు భయపడేలా చేయగల అలాంటి వాతావరణంలో అంత నిర్భీతిగా నడుస్తోన్న ఆమెని చూస్తూ... అంతటి భయంలోనూ ఆమెని అనుసరిస్తున్న ఆ నలుగురూ తీవ్రమైన ఆశ్చర్యానికి లోనౌతున్నారు.

ఆమె తమని మధ్యాహ్నం పిలిచి... "మనమంతా అర్జంటుగా ఈరాత్రి పన్నెండు గంటలకి భీమగిరి అడవిలోకి వెళ్లాలి." అని చెప్పటంతోనే తామంతా బెదిరారు. ఎందుకంటే ఆమె వెళ్దామన్న భీమగిరి అడవి చాలా భయంకరమైనది. అందుకే ఒక్కసారిగా ఆ నలుగురూ ప్రమాన్పడిపోయారు.

కానీ ఆమెకున్న అధికారం గుర్తొచ్చి... ఎదురు ప్రశ్నించే ధైర్యం లేక అవసరమైన ఆయుధాలతో ఆమెతో కూడా బయల్దేరాల్సి వచ్చింది. వాళ్లలా అనుకుంటున్న తరుణంలో... నిశ్శబ్ద నీరవంలో నిశిరాత్రి ఉలిక్కిపడేలా ఉన్నట్టుండి ఆమె తల మీదుగా ఓ తీతువు వికృతంగా అరుస్తూ ఎగిరిపోయింది.

ఆ దృశ్యం చూసిన నలుగురి గుండెలు అవిసిపోయాయి. అయినా ఆమె నడవటం ఆపలేదు

"ప్రకృతి ప్రళయంగా మారినా నేను నడవటం ఆపను" అన్నట్లుగా ఉంది ఆ యువతి వాలకం.



అంతకు మించి పట్టుదల ఏదో ఆమెలో ద్యోతకమవుతోంది. చిన్నమెత్తు భయంచ్ఛాయలు కూడా కనపడ్డం లేదు. స్థిరనిశ్చయంతో తాను చేరాలనుకున్న గమ్యం వైపు సాగిపోతోంది.

ఆమె చేతులో ఉన్న వెలుగుతున్న దివిటీ రివ్వున వీస్తున్న, ఈదురుగాలికి మరింత ప్రజ్వరిల్లుతూ... సన్నటి మంటగా లేస్తూ... ఆ నలుగురిని మరింతగా భయకంపితులను చేస్తూ కొరివి దయ్యంలా అగుపిస్తోంది.

వాళ్లంతా అడవిలో ఆ కాలిబాటదాటి నడుస్తుంటే భయంకరమైన నిశ్శబ్దం ఎదురౌతోంది.

ఆ నిశిరాత్రిలో ఆశ, నిరాశల మధ్య వారధిలా ఉంది భీమగిరి అడవి. ముందుకు పోతున్న కొద్దీ వాళ్లకి ఎదురౌతున్న నిశ్శబ్దం అందరిలో అదోలాంటి భీతిని కల్గిస్తోంది.

ఆ ఒక్క యువతికి తప్ప.

ఆ నిశ్శబ్దంలో ఆమెని అనుసరిస్తున్న వాళ్ళ గుండె చప్పుళ్లు వాళ్లకే స్పష్టంగా విన్పిస్తున్నాయి.

ఎంత వద్దనుకున్నా మధ్యాహ్నం ఆమె తమతో అన్నమాటలు... తామెవరి కోసమైతే ఆ అడవిలోకి వెళ్తున్నామో... ఎందుకోసమైతే ఆమెని అనుసరిస్తున్నామో తల్చుకుంటుంటే వాళ్ల గుండెలు పీచు పీచు మంటున్నాయి.

ముందుకు పోతున్న కొద్దీ తామెళ్లాల్సిన దూరం తరిగిపోయి... ఎందుకోసమైతే వెళ్తున్నామో ఆ స్థలం దగ్గరౌతున్న కొద్దీ అందరి శరీరాలు జలదరింప సాగాయి.

జరగబోయే ఫలితాల్ని తల్చుకుంటున్న ఆ నలుగురి శరీరాల మీద రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయి.

సరిగ్గా మరో రెండు నిముషాలకి...

ఆ చీకటి రాత్రి హృదయాంతరాలను భీతితో వణికింప చేసేలా ఓ నక్క భయంకరంగా ఊళ

పెట్టిన క్షణాల్లో...

ఆమెతోపాటు ఆ నలుగురూ దట్టమైన ఆ అరణ్యం మధ్యభాగంలోకి అడుగుపెట్టారు.

దూరంగా కొన్ని కాగడాలు గాలికి ఎగురుతూ..

కొరివి దయ్యాల్లా ఊగుతూ కన్పించాయి వాళ్లకి.

అంతే!

** ** **

ఆ దృశ్యాన్ని చూడగానే నలుగురికీ గొంతుల్లో తడారిపోయింది. వారి వెన్నుముకలోంచి వణుకు బయలుదేరింది.

అప్పటి వరకు తననే అనుసరించి వస్తున్న వాళ్లని అప్పుడే గమనించినట్లుగా, ఆ యువతి ఒక్కసారిగా వేగంగా నడవటం ఆపి వాళ్లవైపు తిరిగింది.

ఆ హఠాత్ చర్యకి ఆమెని అనుసరించి వస్తున్న ఆ నలుగురూ గుండెలు బేజారెత్తినట్లుగా ఠక్కున ఆగిపోయారు.

ఆ యువతి ఒక్కసారిగా భారంగా ఊపిరిపీల్చింది. ఆ నిశ్శబ్దంలో ఆమె అంత బరువుగా పీల్చిన ఊపిరి ఏదో రాకాసి మృగం నోటినుంచి వెలువడిన అరోలాంటి శబ్దంలా వాళ్లకి గోచరించింది. మరో నిముషం తర్వాత... అడవిలో అలుముకున్న నిశ్శబ్దాన్ని పార్రదోలుతూ... ఖంగున ప్రతిధ్వనించింది ఆమె కంఠం.

"మనం రావలసిన ప్రదేశానికి వచ్చేశాం. ఇక మన జాగ్రత్తల్లో మనం ఉండాలి. శత్రువులు ఈ పరిసరాల్లోనే ఉన్నారు. ఇక మీరు చెట్లమాటున పొంచి ఉండండి. సమయం రాగానే నేను మీకు నా సంకేతం అందిస్తాను. వెంటనే మీ పని జరిగిపోవాలి.



డిమాండ్

'నెంబరువన్' చిత్రం మళ్ళీ విజయవంతమైన కలెక్షన్స్ విషయంలో 'నెంబర్ వన్' కావడంతో, 'ఘరానాఅల్లుడు' చిత్రం కూడా విజయవంత అయ్యి కలెక్షన్స్‌లో రికార్డు క్రియేట్ చేయడంతో 'కృష్ణ'కు ప్రొడ్యూసర్ల ఒత్తిడి ఎక్కువయ్యింది. సరికొత్త డిమాండ్ ఏమిటంటే కృష్ణ నటించిన చిత్రం తాలూకు గుంటూరు, కృష్ణా జిల్లాలు బిజినెస్ రైట్స్ రాసివ్వాలట. అంటే టోటల్‌గా మొత్తం ముప్పై అయిదు శాతం 'వేల్యూ ఆఫ్ ద పిక్చరు' కృష్ణకు ముట్టచెప్పాలట. ఈ ప్రకారం కృష్ణ రెమ్యూనరేషన్ డబ్బై లక్షలు!!

— సాయిరాం

ఆమె మాటలు విన్న ఆ నలుగురూ ఉత్సాహంతో... అంత వరకు అనుభవించిన భయంకరమైన టెన్షన్ వదిలి... రిలాక్స్‌గా ఫీలయ్యారు. అంతదాకా వాళ్ల మనసుల్లో ఆవహించిన భయం దూదిపింజలా ఎగిరిపోయింది.

మరో అయిదు నిముషాలకి శ్మశాన ప్రశాంతత నెలకొన్న ఆ అటవీ ప్రాంతంలో హఠాత్తుగా కలకలం మొదలైంది.

అట్నుంచి ఎవరో కొంతమంది వ్యక్తులు ఒక చేత్తో వెలుగుతున్న దివిటీలతో... మరో చేత్తో తుపాకులతో పరిగెట్టుకుంటూ వస్తున్నారు.

వాళ్ల చేతుల్లో కాగడాలు వెలుగుతున్నా... నల్లటి దుస్తులు... ముసుగులు ధరించి ఉండటం వల్ల చీకట్లో కల్సిపోయి ఉన్నందున మనుషులు కన్పించడంలేదు.

కేవలం వాళ్ల అడుగుల శబ్దం— కాళ్లక్రింద నలుగుతున్న ఎండుటాకుల శబ్దం మాత్రమే విన్పిస్తున్నాయి వాళ్లకి.

అంతే!

అంత వరకూ రిలాక్సింగ్‌గా చెట్లమాటున పొంచి ఉన్న వాళ్ళందరూ వస్తున్న వాళ్లు ఎవరై ఉంటారో ఊహించుకునే సరికి శరీరాల్లో రక్తం గడ్డకట్టుకుపోయింది.

అచేతనంగా ఏం చేయాలో తోచక నిల్చుండిపోయిన వాళ్లకి అరక్షణం తర్వాత మరో చెట్టుమాటున దాగివున్న ఆమె తన వాళ్లవైపు చూసి 'ఫైర్' అంది ఆజ్ఞాపిస్తున్న ధోరణిలో.

ఒక్క క్షణం—

ఒకే ఒక్క క్షణం.

ఆమె సంకేతాన్ని అందుకున్న ఆ నల్గురూ సుశిక్షితులైన సైనికులకి మల్లే తమ భుజాలకి వ్రేలాడుతున్న గన్స్ తీసి కాల్పులు ప్రారంభించారు. మరుక్షణం అటునుంచి కూడా కాల్పులు మొదలయ్యాయి.

అంతే!

అంతవరకు గాఢమైన నిశ్శబ్దంలో మునిగిపోయిన ఆ అడవి అంతా ఇరు వర్గాల మధ్య కాల్పుల






లైవ్స్

"మనదొక వింత ప్రపంచం"

"ఎలా చెప్పగలవు?"

"ఎప్పుడు ఎవర్ని టైం అడిగిన తలో రకంగా చెబుతుంటారు".

— పి.వి.మురళీకృష్ణ

(హైదరాబాద్)

సమరంలో దద్దరిల్లిపోయి, తుపాకుల తూటాల ప్రభంజనానికి అల్లకల్లోలమైపోయింది.

పావుగంటసేపు ఇరువురి మధ్యనా సాగిన ఆ భీకరపోరాటంలో ఆ చీకట్లో ఏ వర్గం వారిలో ఎవరు బ్రతికారో ఏ వర్గం వారిలో ఎవరు చచ్చారో తెలియనంతగా ఉంది పరిస్థితి.

అనంతరం...

విచిత్రంగా మళ్ళీ శ్మశాన నిశ్శబ్దం అలుముకుపోయింది అడివంతా.

మరో నిముషంలో... తనలో పగ.. ప్రతీకారం... శత్రు నిర్మూలనంతో అంతరించిపోగా నిస్తేజంగా... నిర్వేదంగా చెట్టు చాటునుంచి బయటకొచ్చింది అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ తన్మయి.

ఆమెతోపాటు... పావుగంటసేపు శత్రువులతో పోరాడి అలసిపోయిన ఆ నలుగురు కానిస్టేబుల్స్ కూడా బయటకొచ్చారు.

అయిదుగురూ సిటీ వైపుగా నడక ప్రారంభించారు. వచ్చిన దారినే.

** ** **

ఆ మర్నాడు ఉదయాన్నే అన్ని పేపర్లలో వచ్చిన ఆ వార్త ఎంతోమందిని ఆశ్చర్యపరిచింది.

"భయంకరమైన భీమగిరి అడవిలో నిన్నరాత్రి పంటిగంట సమయంలో నక్సలైట్లకూ— పోలీసులకు జరిగిన పోరాటంలో, ఎంతోకాలంగా రాష్ట్రంలో హింసాకాండలు సృష్టించి ఎంతోమంది పోలీస్ అధికారుల మరణానికి బాధ్యులైన, ముఖ్యంగా ఏ.సి.పి. తన్మయి కుటుంబ సభ్యుల మరణానికి కారకులైన 'క్రాంతి దళం' నక్సలైట్లు ఆచూకీ తీసి ఎంతో ధైర్యంతో మొత్తం ఆ దళంలోని సభ్యులందర్నీ చంపాలని నిశ్చయించుకున్న కొత్త ఎ.సి.పి. తన్మయి ఓ ప్లాన్ ప్రకారం నలుగురు కానిస్టేబుల్స్ సహకారంతో వాళ్లందర్నీ మట్టుబెట్టింది. కాల్పుల్లో తన్మయితో సహా నలుగురు కానిస్టేబుల్స్ కూడా కొద్దిగా గాయపడ్డారు."

విషయం తెల్సుకున్న ఎంతోమంది అధికారులు... రాజకీయవేత్తలు ఆమెని స్వయంగా వచ్చి అభినందించారు.

కానీ... అడవిలో ప్రవేశించి నక్సలైట్లని మట్టుబెట్టేంత వరకు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించిన తన్మయి ఇప్పుడు భయపడుతోంది తర్వాత జరిగే పరిణామాల్ని దృష్టికి తెచ్చుకుంటూ

ఇప్పుడామె భయం అదొక్కటే!

*